# రైతు వ్యతిరేక పార్టీ కాంగ్రెస్

- రైతుబంధును అడ్డుకోవడం ద్రోహమే
- గందరగోళ కాంగ్రెస్ తెలంగాణకు అవసరమా?
- రాష్ర్టానికి బీఆర్ఎస్, కేసీఆరే శ్రీరామరక్ష
- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి

యాదాద్రి భువనగిరి, అక్టోబర్ 26 (నమస్తే తెలంగాణ) : కాంగ్రెస్ పక్కా రైతు వ్యతిరేక పార్టీ అని, ఇది మొదటి నుంచే రుజువైందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతుబంధు ఇవ్వొద్దని ఎన్నికల కమిషన్‌కు కాంగ్రెస్ లేఖ ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండించారు. యాసంగి రైతు పెట్టుబడి సాయం ఇవ్వకుండా ఎన్నికల పేరుతో అడ్డుకోవడం, లేఖలు రాయడం రైతులకు చేస్తున్న ద్రోహం కాదా? అని ప్రశ్నించారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి 3 గంటల కరెంట్ చాలని, 24 గంటల విద్యుత్ అవసరం లేదని అంటున్నారని విమర్శించారు. కాంగ్రెస్‌కు ఓటు వేయకుంటే తెలంగాణను ఏపీలో కలుపుతామని కేంద్ర మాజీ మంత్రి బలరాంనాయక్ వ్యాఖ్యానిస్తున్నారని, ఇలాంటి గందరగోళ కాంగ్రెస్ పార్టీ తెలంగాణకు అవసరమా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్‌కు చేతనైతే బీఆర్ఎస్ కంటే ఎక్కువ చేస్తామని చెప్పుకోవాలని, కానీ రైతుబంధు ఆపడం ఏంటని, అమలవుతున్న పథకాలను ఆపాలనడం ఏంటని మండిపడ్డారు. కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని ఎందుకు గెలిపించామా? అని ఆ రాష్ట్ర ప్రజలు ఆందోళన చెందుతున్నారని అన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కంచర్ల రామకృష్ణారెడ్డి

కరెంట్ సరఫరా లేకపోవడంతో ప్రజలు సిబ్బందిని నిర్బంధిస్తున్నారని, ఏకంగా సబ్‌స్టేషన్లలోకి మొసళ్లను వదులుతున్నారని తెలిపారు. అదే రైతులు కాంగ్రెస్ చేసిన నష్టాన్ని కొడంగల్‌లో వివరిస్తున్నారని, తమలాగా మోసపోవద్దని విస్తృత ప్రచారం చేస్తున్నారని చెప్పారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత రైతులకు కరెంట్ కష్టాలు తీరాయని అన్నారు. రాష్ట్ర ప్రజలకు కేసీఆర్, బీఆర్ఎస్సే శ్రీరామరక్ష అని అన్నారు. 24 గంటల ఉచిత కరెంట్, సకాలంలో ఎరువులు, విత్తనాలు, రైతుబంధు, రైతుబీమా అమలు ఒక్క కేసీఆర్‌తోనే సాధ్యమన్నారు. స్వరాష్ట్రంలో దేశంలో ఎక్కడా లేని విధంగా 24 గంటల ఉచిత కరెంట్ అందుతున్నదని వివరించారు. గతంలో ఎరువులు, విత్తనాలు తీవ్ర కొరత ఉండేదని, బీఆర్ఎస్ పాలనలో ఎలాంటి ఇబ్బందులు లేవన్నారు. కాంగ్రెస్‌ను గెలిపిస్తే మళ్లీ ఎరువులు, విత్తనాల కొరతను సృష్టిస్తుందని, రైతులకు ఇబ్బందులు తప్పవని హెచ్చరించారు. రైతులంతా బీఆర్ఎస్‌వైపే ఉన్నారని అన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించి మోసపోవద్దని, బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

## కాంగ్రెస్‌పై భగ్గుమన్న రైతాంగం

రామన్నపేట : బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సాయం కింద అందజేస్తున్న రైతు బంధును నిలిపివేయాలని కాంగ్రెస్ పార్టీ ఈసీకి ఫిర్యాదు చేయడం బీఆర్ఎస్ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశాయి. కాంగ్రెస్ తీరును నిరసిస్తూ గురువారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావ్ ఠాక్రే దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోశబోయిన మల్లేశం మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతులకు 3 గంటలకు మించి విద్యుత్ ఇవ్వదని, రైతుబంధు, రైతుబీమా పథకాలను రద్దు చేస్తుందన్నారు. రైతుల మేలుకోరే ప్రభుత్వం బీఆర్ఎస్సే అని, సబ్బండ వర్గాల ప్రజలు బీఆర్ఎస్ ప్రభుత్వానికి మద్దతు పలకాలన్నారు. పట్టణాధ్యక్షుడు పోతరాజు సాయికుమార్ అధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీటీసీ గొరిగె నర్సింహ, సర్పంచ్ రేఖ యాదయ్య, మాజీ ఎంపీటీసీ సాల్వేరు అశోక్, బీఆర్ఎస్ స్ జిల్లా నాయకుడు చాంద్, పట్టణ కార్యదర్శి జాడ సంతోష్, ఉప సర్పంచ్ పొడిచేటి కిషన్, నాయకులు అల్లయ్య, శివకుమార్, ఇనాయత్‌బేగ్, విక్రం, రాజు, ప్రవీణ్, నవీన్, నటరాజ్, యాదయ్య, నరేశ్, నరేందర్, మల్లేశ్, శ్రీకాంత్, ఆరిఫ్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నుంచి ఇద్దరి సస్పెన్షన్

యాదగిరిగుట్ట, అక్టోబర్ 26 : బీఆర్ఎస్ కార్యకలాపాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న చొల్లేరు గ్రామశాఖ అధ్యక్షుడు దొంతిసరం శంకర్, పీఏసీఎస్ డైరెక్టర్ గడ్డమీది శ్రీనివాస్‌ను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు ఆ పార్టీ మండలాధ్యక్షుడు కర్రె వెంకటయ్య తెలిపారు. గురువారం మండలంలోని చొల్లేరులో మీడియాతో ఆయన మాట్లాడారు. కొద్దిరోజులుగా వ్యవహార శైలి మార్చుకోవాలని హితవు పలికినా వారిలో మార్పు రాలేదన్నారు. ఇక నుంచి పార్టీతో వారికి సంబంధం లేదని చెప్పారు. సర్పంచ్ తోటకూరి బీరయ్య, శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

CHANGE OF NAME

★I, GUNTURU BHASKER, S/o. Pandurangaiah, R/o. H.No. 27-62, Main Bazar, Miryalaguda, Nalgonda, Pin-508 207, T.S. have Changed My Name from GUNTURU BHASKER to GUNTURU BHASKAR and henceforth he shall be Called as GUNTURU BHASKAR for all purposes.
NT-317995

★I, GUNTURU VISHNUPRIYA, D/o. Gunturu Bhasker, R/o. H.No. 27-62, Main Bazar, Miryalaguda, Nalgonda, Pin-508 207, T.S. have Changed My Name from GUNTURU VISHNUPRIYA to GUNTURU VISHNU PRIYA and henceforth he shall be Called as GUNTURU VISHNU PRIYA for all purposes.
NT-317995

WANTED

★రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

PLOT FOR SALE

★Iconic Infra: హైదరాబాద్ HMDA & DTCP అప్రూవ్ లేఅవుట్ ప్లాట్లు @ శ్రీశైలం హైవే కొత్తూరు, సాగర్ హైవే బొంగులూరు, యాచారం & విజయవాడ హైవేలో. 9154102338.
NT-320528

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-

Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం

నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.

నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | చౌటుప్పల్ : 9182777638



సభాస్థలాన్ని పరిశీలిస్తున్న డీసీపీ రాజేశ్‌చంద్ర

## సీఎం ప్రజా ఆశీర్వాద సభాస్థలం పరిశీలన

ఆలేరు, అక్టోబర్ 26 : ఈ నెల 29న ఆలేరు పట్టణంలో జరుగనున్న సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభాస్థలాన్ని గురువారం డీసీపీ రాజేశ్‌చంద్ర పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ హాజరుకానున్న సభకు అన్ని ఏర్పాట్లు చేపట్టామని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పూర్తిస్థాయిలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఆయన వెంట ఏసీపీ శివరాం రెడ్డి, సీఐ సురేందర్‌రెడ్డి, ఎస్ఐ వెంకటశ్రీను ఉన్నారు.

## కాంగ్రెస్‌ను గెలిపిస్తే కన్నీళ్లే : మాజీ జడ్పీటీసీ

రాజాపేట : కాంగ్రెస్‌కు అధికారం కట్టబెడితే కన్నీళ్లే మిగులుతాయని మాజీ జడ్పీటీసీ జెల్ల భిక్షపతిగౌడ్ అన్నారు. గురువారం రాజాపేట మండలం బేగంపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రకటించిన వారంటీ లేని గ్యారంటీ పథకాలను నమ్మితే మోసపోతామన్నారు. సీఎం కేసీఆర్ పాలనలోనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటున్నదన్నారు. సబ్బండ వర్గాల సంక్షేమ పథకాలు అందించడమే కాకుండా మళ్లీ అధికారంలోకి వస్తే ప్రజా సంక్షేమ పథకాలను పెంచి అందిస్తామని చెప్పడం హర్షణీయమన్నారు. ఆలేరు గడ్డపై మూడోసారి గులాబీ జెండా ఎగురడం ఖాయమన్నారు. ఈ నెల 29న ఆలేరులో జరిగే సీఎం ప్రజా ఆశీర్వాద సభకు పెద్దఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి బోగ హరినాథ్ పాల్గొన్నారు.



రాజాపేటలో మాట్లాడుతున్న మాజీ జడ్పీటీసీ భిక్షపతిగౌడ్

## ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం

ఆత్మకూరు(ఎం), అక్టోబర్ 26 : ప్రభుత్వం ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తాసీల్దార్ ఆడెపు ఆండాలు, ఏఓ శిల్ప సూచించారు. గురువారం మండల కేంద్రంతోపాటు మొరిపిరాల, సర్వేపల్లిలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ నిరంజన్‌వలీ, మోత్కూర్ మార్కెట్ కమిటీ కార్యదర్శి ఉమామహేశ్వర్‌రావు, ఏపీఎం కిరణ్, ఏఈఓ మనీషా, సీసీలు భాస్కర్, వెంకన్న పాల్గొన్నారు.



యాదగిరిగుట్ట : కరపత్రం చూపి కారు గుర్తుకు ఓటేయాలని కోరుతున్న డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి

## జోరందుకున్న బీఆర్ఎస్ ప్రచారం

- ఇంటింటికీ తిరుగుతూ ఓట్ల అభ్యర్థన

యాదగిరిగుట్ట, అక్టోబర్ 26 : యాదగిరిగుట్ట మండల వ్యాప్తంగా బీఆర్ఎస్ ప్రచారం జోరందుకున్నది. ఆయా గ్రామాల్లో పార్టీ శ్రేణులు ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేపట్టారు. గురువారం యాదగిరిగుట్ట పట్టణంలోని పాతగుట్టలో ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్ కలిసి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించి కరపత్రాలను ఆవిష్కరించారు. అక్కడి మహిళలతో ప్రభుత్వ విప్ ముచ్చటించారు. పెద్దకందుకూరులో డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించి కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం అక్కడి వచ్చిన మహిళలతో మాట్లాడుతూ కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

### ఆలేరు మండలంలో..

ఆలేరు రూరల్ : సంక్షేమ పథకాలను చూసి బీఆర్ఎస్ అభ్యర్థి గొంగిడి సునీతామహేందర్‌రెడ్డిని గెలిపించాలని బీఆర్ఎస్‌వై మండల ఉపాధ్యక్షుడు మిట్టపల్లి వీరస్వామి కోరారు. గురువారం మండలంలోని కొలనుపాకలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో యువజన నాయకులు బల్లెపు శ్రీకాంత్, బిచ్చగారి రఘు, కమలాకర్, భాస్కర్ పాల్గొన్నారు.

### గుండాలలో...

గుండాల : మండల కేంద్రంతోపాటు పాచిల్ల, తుర్కలషాపురం, అంబాల గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణులు ప్రచారం చేశాయి. కారు గుర్తుకు ఓటు వేసి గొంగిడి సునీతామహేందర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలి

ఆలేరు రూరల్, అక్టోబర్ 26 : ఆలేరు పట్టణ కేంద్రంలో ఈ నెల 29న నిర్వహించే సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని బీఆర్ఎస్ ఇన్‌చార్జి కోటగిరి ఆంజనేయులు పిలుపునిచ్చారు. గురువారం పటేల్‌గూడెంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ సమిష్టిగా పని చేసి ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీతా మహేందర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. సమావేశంలో మాజీ ఎంపీటీసీ పిక్క శ్రీనివాస్, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు వెంకటేశ్ మధు, నిడిగొండ ప్రవీణ్, గణేశ్, కుమార్, సురేశ్, భిక్షపతి, సంపత్ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా తేజస్వీ నిఖిల్

యాదగిరిగుట్ట, అక్టోబర్ 26 : తుర్కపల్లి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గట్టు తేజస్వీ నిఖిల్‌ను నియమించినట్లు డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి ప్రకటించారు. గురువారం యాదగిరిగుట్ట పట్టణంలో ఈ మేరకు నిఖిల్‌కు నియామకపత్రం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.

## ఆలేరులో బీఆర్ఎస్ గెలుపుఖాయం : శ్రీనివాస్

ఆత్మకూరు(ఎం), అక్టోబర్26 : ఆలేరు ఎమ్మెల్యేగా గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి గెలుపు ఖాయమని బీఆర్ఎస్ ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు మేడి శ్రీనివాస్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ దేశంలో ఎక్కడా లేని విధంగా రైతుబంధు, దళితబంధు, బీసీబంధు నిరంతర ఉచిత విద్యుత్ రైతుబీమా, కల్యాణలక్ష్మి లాంటి పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తూ దేశానికే ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు కోసం బడుగు, బలహీనవర్గాలంతా అండగా నిలవాలన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు బీసు చందర్‌గౌడ్, పంజాల వెంకటేశ్‌గౌడ్, రైతుబంధు సమితి జిల్లా డైరెక్టర్ కోరె భిక్షపతి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గడ్డం దశరథగౌడ్, సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు లగ్గాని రమేశ్‌గౌడ్, అరుణ, శంతన్‌రాజు, విజయ్ పాల్గొన్నారు.